క్లుప్తంగా

రూ.2 లక్షల విరాళం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగరాల 1 సెంటర్‌లో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎంపీపీ మేఘారెడ్డి రూ.2లక్షల విరాళం అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మేఘారెడ్డి పంపిన నగదును ఆయన మిత్రులు శ్రీహరిరాజు, నరేందర్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో హనుమాన్ ఆలయ ఆలయ కమిటీ సభ్యులకు అందించారన్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళం అందించిన మేఘారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, ఆశన్న, ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలంలో భారీ కొండచిలువ



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి శివారులో గల సోలార్ పవర్ స్టేషన్‌లో కొండ చిలువను చిన్న ఊషన్న అనే రైతు గుర్తించి సూపర్‌వైజర్ సత్యనారాయణకు సమాచారం ఇచ్చాడు. సూపర్‌వైజర్ వెంటనే జిల్లా కేంద్రంలో గల హోంగార్డ్, స్నేక్ క్యాచర్ కృష్ణసాగర్‌కు ఫోన్ ద్వారా సమాచారం చేరవేశాడు. వెంటనే కృష్ణసాగర్ సోలార్ పవర్ స్టేషన్ వద్దకు చేరుకుని కొండచిలువను పట్టుకున్నారు. పెద్దమందడి మండలంలో నాలుగేళ్లుగా చెరువులు, కుంటలు నీటితో పుష్కలంగా ఉండటంతో కొండచిలువలు, మొసళ్లు ఎక్కువగా సంచరిస్తున్నాయని, తరచూ కనబడుతున్నాయని రైతులు తెలిపారు. కార్యక్రమంలో సాగర్ సొసైటీ సభ్యులు గోపాల్, బాలకృష్ణ, రఘు, శ్రీను, రాజేష్, విష్ణు, నరేష్ ఉన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

పెబ్బేరు రూరల్: రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఊశన్న డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మోటారు కార్మికులతో కలిసి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని, వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారు. వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారని, వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవన్నారు. కావున వీరికి వెల్ఫేరు బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీముడు, చంద్రాయుడు, శ్రీను, ఎల్లస్వామి, చంద్రయ్య, మన్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కోసమే నిధులు



పెబ్బేరు రూరల్: వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరు రాములు డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షుడు గంధం మదన్ అధ్యక్షతన తెలంగాణ బిల్డింగ్, వర్కర్ల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం కార్మికులకు మోటార్ సైకిళ్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు, బొబ్బిలి నిక్సన్, రాబర్ట్, నరేందర్, నాగేష్, చెన్నారం శ్రీను, నందిమల్ల రాములు, మన్నెం, రత్నయ్య, నరసింహ, గోవిందు, శారద, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పురానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కావలి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని నాయకుడు చీర్ల జనార్దన్ ద్వారా అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి నర్సయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని 20వ వార్డుకు చెందిన ఏర్పుల ఆంజనేయులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని కంచిరావుపల్లికి చెందిన మంగురాయి మహేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

'గృహలక్ష్మి'తో సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బతుకమ్మ, క్రీడా కిట్లు పంపిణీ



ఆత్మకూర్‌లో క్రీడాసామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకంతో సొంతింటి కల సాకారం కానుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన 625 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే 51 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 23 స్పోర్ట్స్ కిట్లు, 12 వేల మందికి బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యురాలు శివరంజని, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

అమరచింత: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం రూ.2.30 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రస్తుతం ఇంటర్ వరకు విద్యార్థినులు విద్య అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. వారికి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీసీడీఓ శుభలక్ష్మి, ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ చాంద్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, పాంరెడ్డిపల్లి సర్పంచ్ బండి పావని, రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి కల నేరవేర్చుతున్నాం

నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటిని మంజూరు చేసి వారి కలను నేరవేర్చుతున్నామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గృహలక్ష్మి ద్వారా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అదే విధంగా బతుకమ్మ చీరలు, క్రీడలకు సంబంధించిన కిట్లను పంచాయతీ కార్యదర్శులకు అందించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మంగమ్మ, కమీషనర్ మహమ్మద్ ఖాజ, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ జ్యోతి, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం



పాన్‌గల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉండొచ్చని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, కీటకజనిత వ్యాధుల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వారానికి ఒక్కసారి నిల్వ నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలన్నారు. వ్యాధులు సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంతోషమ్మ, వైద్య సిబ్బంది రాంచందర్, నరసమ్మ పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



ఆత్మకూర్‌లో కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



శాగాపూర్‌లో..

ఆత్మకూర్: ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఎంపికైన ఆత్మకూర్‌కు చెందిన మహేశ్వర్‌రెడ్డి, దిలీప్, శరత్‌ను బీజేపీ నాయకులు శుక్రవారం శాలువాలతో సన్మానించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని, పేదలకు అండగా ఉండాలని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో తమ్మలివెంకటేష్, రాజు, ఎల్లన్న, గాడిశేషు, రఘుయాదవ్, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, యశ్వంత్, సూరి, చందు, బాలరాజు తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్‌లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన సతీష్, వంశీ, గణేష్, శ్రీకాంత్, శిరీషను శుక్రవారం సర్పంచ్ మౌనికయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పంచాయతీ కార్యాలయం వద్ద పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడు, తిరుపతియాదవ్, రవికుమార్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, శివ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఐఈఓపై ఫిర్యాదు

వనపర్తి టౌన్: డీఐఈఓ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జ్ సంతోష్ రాథోడ్, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ నాయకులు కుమార్ శుక్రవారం తెలిపారు. మంత్రి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్‌ను సైతం తప్పుదోవ పట్టించి లెక్చరర్లు, సిబ్బందిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న తీరుకు ఆధారాలను జత చేసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తక్షణం డీఐఈఓపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని, డీఐఈఓ అక్రమాలపై లోకాయుక్తలో పిటిషన్ వేస్తామన్నారు.

విశ్వవిద్యాలయాలకు మహనీయుల పేర్లు

కొత్తకోట రూరల్: మహనీయుల పేర్లు భావితరాలకు గుర్తుండేలా రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు వారి పేరు పెడుతున్నామని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలంలోని మోజర్ల సమీపంలో గల కొండాలక్ష్మణ్‌బాపూజీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసీ నీరజా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

వనపర్తిటౌన్: గోపాల్‌పేట మండలం జయన్న తిరుమలాపూర్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు గోపాల్, అమరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ సంధ్య, తిరుపతయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు.

అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం..

అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మత్స్యకార, యాదవులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు, రాయితీ వాహనాలు.. గొల్ల, కురుమలకు రాయితీ గొర్రె పిల్లలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. దళిత, బీసీ, మైనార్టీబంధుతో జీవితంలో ఎదుగుదలకు ప్రభుత్వం సాయం అందుతుందన్నారు.

అర్హులందరికీ పాట్లు పంపిణీ చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ప్రజలు

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పాట్లను పంపిణీ చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌యాదవ్ కోరారు. శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నిరుపేదలతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 76 కుటుంబాలకు ప్లాట్ల పత్రాలను ఇచ్చినా.. స్థలం చూపలేదని ఆరోపించారు. మొదట వారికి స్థలం చూపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇచ్చిన 129 పట్టాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇచ్చి స్థలం చూపించాలన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ఎవరికి తెలియకుండా పట్టణంలో రాత్రిపూట పట్టాలు పంచడం అనేది విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట కౌంటరు ఏర్పాటు చేసి నిరుపేదలతో దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ స్పందిస్తూ సమస్యను మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, నాయకులు పసుపుల రాముడు, శ్రీను, పురుషోత్తం యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో రూ.4.93 లక్షల అక్రమాలు



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీఓ నర్సింహులు, ఏపీడీ సుల్తాన్, అంబుడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి, ఏవీడీ రహీం హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో 2022 మార్చి నుంచి 2023 ఆగస్టు వరకు 1,063 పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులకు గాను కూలీలకు రూ.6.18కోట్లు, మెటీరియల్ కోసం రూ.4.92లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ నిధుల్లో రూ.4.93లక్షల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని తెలిపారు. వివిధ స్థాయిలో అధికారుల తప్పిదాలకు రూ.5 వేల జరిమానా విధించామన్నారు.

శౌర్య జాగరణ యాత్ర



శౌర్య యాత్ర నిర్వహిస్తున్న నాయకులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రాల నుంచి దేశవ్యాప్తంగా శౌర్య జాగరణ యాత్ర చేపడుతున్నట్లు జిల్లా భజరంగ్‌దళ్ అధ్యక్షుడు హర్షవర్ధన్, మూడు రాష్ట్రాల ప్రచారక్ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం శౌర్య జాగరణ యాత్రలో భాగంగా మండల కేంద్రంలో హనుమాన్, శ్రీరాముని శోభ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించి చివరగా జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఈ నెల 8న యాత్ర చేస్తామన్నారు. కొన్ని వర్గాల వారు హిందూ మహిళలను లవ్ జిహాద్ పేరిట ప్రేమించి వారిని కఠినంగా శిక్షిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ జాతిని కాపాడుకోవడంలో భాగంగా భారతదేశంలోని హిందువులను ఏకతాటిపైకి తీసుక రావడానికి ఈ యాత్ర చేపడుతున్నట్లు వెల్లడించారు.

బతుకమ్మ చీరల పంపిణీ



వనపర్తి టౌన్: దసరా పండుగకు పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తుందని కౌన్సిలర్లు నందిమల్ల భువనేశ్వరి, నాగన్న యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో భువనేశ్వరి, కేడీఆర్‌లో నాగన్నయాదవ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్పీ శైలజ, స్పెషల్ ఆఫీసర్ శివారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని జానంపేటలో మహిళలకు బతుకమ్మ చీరలను శుక్రవారం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, నరేష్‌కుమార్, రేణుక, శ్వేత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

పెబ్బేరు రూరల్: ఎలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యం కోసం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన నాటక ప్రదర్శనలో సూగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని 'ఓటుకు నోటు అభివృద్ధికి చేటు' అనే నాటకం ప్రదర్శించారు. ఈ నాటకం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. రాష్ట్ర స్థాయిలో నాటికను ప్రదర్శించగా.. పలువురి మన్ననలు పొందారు. దీంతో శుక్రవారం హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి విద్యార్థులతో పాటు వారికి సమాకరించిన ఉపాధ్యాయులు అనసూయమ్మ, వెంకటస్వామిని అభినందించారు.



విద్యార్థులకు పాస్‌లు అందజేత

గోపాల్‌పేట: మండలంలోని మున్ననూరు, తిర్మలాపూర్, అప్పాయిపల్లి గ్రామాల విద్యార్థుల కోసం మంత్రి నిరంజన్‌రెడ్డి ఫ్రీగా బస్ పాస్‌లు అందించారు. మున్ననూర్ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోదుకుమార్‌రెడ్డి 346మంది విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

ఆత్మకూర్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. 29 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి ఎనుగొండలోని కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి తరలించారు. ఉచిత రవాణా, భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్యుడు దేవేంద్రప్ప, రెడ్‌క్రాస్ జిల్లా నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికే చేపపిల్లల పంపిణీ



మత్స్యకారులకు చేపపిల్లలను అందజేస్తున్న ఎంపీపీ, ఏడీ

పాన్‌గల్: మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేపపిల్లలను పంపిణీ చేస్తుందని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల మత్స్యకారులకు చేపపిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను గ్రామాల్లోని చెరువుల్లో వదిలిపెట్టాలన్నారు. చెరువుల్లో వదిలిన చేప పిల్లలకు సరైన సమయంలో దాణా వేస్తే తొందరగా వృద్ధి చెందుతాయని సూచించారు. మండల కేంద్రంతో పాటు కేతేపల్లి, కదిరెపాడు, చిక్కేపల్లి, చింతకుంట, బుసిరెడ్డిపల్లి, రాయినిపల్లి, దొండాయిపల్లి గ్రామాలకు చెందిన మత్స్యకారులకు 6 లక్షల చేపపిల్లలను పంపిణీ చేసినట్లు మత్స్యశాఖ ఏడీ రహమాన్ పేర్కొన్నారు. మిగిలిన గ్రామాల వారికి త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. చెరువుల్లోని చేపలపై మత్స్యకారులకే హక్కులు ఉంటాయని, ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో హక్కులు ఉండవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా డైరెక్టర్ శేఖర్, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యానాయుడు, ఎంపీటీసీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, నాయకులు దశరథనాయుడు, దేవేంద్రంనాయుడు, సింగోటం, వెంకటయ్య, బిచ్చన్న, మత్స్యకార సహకార సంఘం సిబ్బంది వీరేష్, భరత్, రవి, రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెబ్బేరు రూరల్: మండలంలోని వల్లభ్‌రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద మోటార్ సైకిల్, లారీని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. పెబ్బేరు పట్టణానికి చెందిన ఖాజా వనపర్తి నుంచి పెబ్బేరుకు వెళ్తుండగా వల్లభ్‌రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద పెబ్బేరు నుంచి వస్తున్న లారీని ఢీకొట్టాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108లో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలపారు. ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పెబ్బేరు ఏఎస్ఐ జయరాంలు తెలిపారు.

గుండెనొప్పితో వ్యక్తి మృతి

గోపాల్‌పేట: గుండెనొప్పితో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఏదుట్లలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు.. ఏదుట్లకు చెందిన తయ్యపిండి కుర్మయ్య (35) హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. కొన్ని రోజుల నుంచి గుండెనొప్పితో బాధపడుతున్నాడు. గతంలో రెండుసార్లు గుండెనొప్పి రాగా హైదరాబాద్‌లో ఆసుపత్రిలో చూపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే క్రమంలో గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత నొప్పి వస్తుందని కేకలు వేయగా కుటుంబ సభ్యులు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

ఆశా వర్కర్ల వినూత్న నిరసన



వనపర్తిలో రోడ్డుపై బైఠాయించిన ఆశా వర్కర్లు

అమరచింత: తమ న్యాయమైన హక్కులను కల్పించాలని ఆశాలు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం వారు పట్టణంలోని ప్రధాన రహదారి వెంట బిక్షాటన చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సేవలు అందిస్తూ 24 గంటలు విధులు నిర్వహిస్తున్న ఆశాలపై ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం తగదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్ రమేష్ అన్నారు. కార్యక్రమంలో పుష్పలత, మేరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆశాలు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు డిమాండ్ల పరిష్కారం కోసం 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. రాస్తారోకోకు కాంగ్రెస్ నాయకులు, మాందాపూర్ సర్పంచ్ జయరాములు సాగర్ మద్దతు ప్రకటించారు. రాస్తారోకో కారణంగా వనపర్తి–కొల్లాపూర్ వెళ్లే వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు.

వీపనగండ్ల: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సుజాత, పద్మ, రాణి, అరుణ, నీలమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో మర్రికుంట ధర్నా చౌక్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు సమ్మె కొనసాగించారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోళన వ్యక్తం చేస్తూ మర్రికుంట వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఆశాలు బుచ్చమ్మ, సునీత, బాలకిష్టమ్మ, భాగ్యమ్మ, శ్యామల, దేవి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో..



అమరచింతలో బిక్షాటన చేస్తూ..

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

కొత్తకోట: నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, 30 చెక్ డ్యాంలను నిర్మించి రాష్ట్రంలోనే దేవరకద్రకు గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే దక్కిందన్నారు.

రెండు మైనార్టీ గురుకులాలు

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక మైనార్టీ గురుకుల పాఠశాల ఉంటే దేవరకద్ర నియోజకవర్గానికి రెండు తీసుకొచ్చి ఒకటి కొత్తకోట, మరొకటి దేవరకద్రలో ఏర్పాటు ఘనత ఎమ్మెల్యేది అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న, మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని విమర్శిస్తూ ఊరుకునేది లేదన్నారు.

ఒకే పార్టీ.. మూడు కార్యాలయాలు

నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థి లేకపోవడమే కాకుండా ముగ్గురు పోటీపడటంతో, కొత్తకోటలో మూడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం చూస్తుంటే ఆ పార్టీ తీరు ఏవిధంగా ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు,జెడ్పీటీసీ మాజీ సభ్యుడు విశ్వేశ్వర్, జగన్‌మోహన్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com